శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మహాకుంభాభిషేకం అంకురార్పణ మహోత్సవం





**బుచ్చి ఏప్రిల్ 28 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న మహాకుంభాభిషేకం మహోతసవం రెండోరోజు శుక్రవారం నాడు ఉదయం మహా సంకల్పం, గణపతిపూజ, పుణ్యాహవచనం గ్రహప్రీతి, మృత్యంగ గ్రహణమ్, అంకుర్పారణ, రక్షాభంధనం ,నవగ్రహ పూజా హోమం, లఘుపూర్ణాహుతి, సాయి ంత్రం వాస్తుపూజ, వాస్తుహోమం, తదితర కార్యక్రమాలు బుత్వికులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ కుంబాభిషేక మహోత్స మునకు దాతలు రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు కొలాన్‌రాజారెడ్డి ,పూజితమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహారించారు. ఈ సందర్బంగా దేవస్దాన సహాయ కమీషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ్మ సుబ్రమణ్యంనాయుడు పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, తరుమూరుసు ప్రజ, బట్టేపాటి విజయమ్మ, గుమ్మా రఘురామయ్య, ఆములూరు విమల, గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగరశివకుమార్, ఎక్స్ అఫీషియా సభ్యులు ఎస్ శశిశేఖర్‌శర్మ, ప్రముకులు, అర్చకులు, భక్తులు, సిబ్బంది పాల్గోన్నారు.

## కిడ్నాప్‌కేసులో మహిళ అరెస్ట్

**నెల్లూరుక్రైమ్, ఏప్రేల్28, ప్రభాతవార్త:**నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంవద్ద గతనెలలో సంచలనం సృష్టించిన పసిపిల్లవాడి కిడ్నాప్‌కేసులో అసలు ముద్దాయిని శుక్రవారం ఉదయం అదే ఆలయంలో నాల్గవనగర పట్టన పోలీసులు అరెస్టుచేశారు. పోలీసుల వివరాల ప్రకారం తోటపల్లి గూడూరు గ్రామానికి చెందిన కల్చిరెడ్డి కీర్తి (27) దొంగతనాలను వృత్తిగాచేసుకొని రద్దీగావున్నటువంటి ఆలయంలోకి ప్రవేశించి భక్తులదగ్గరనుండి నగలు డబ్బులు, తస్కరించి జల్సాలుగ జీవనం సాగించేది. ఇదేక్రమంలో గతనెలలో నగరంలోని బి.వి నగర్ ప్రాంతానికి చెందిన మహిళ అమ్మవారి దర్శనానికి రాజరాజేశ్వరి ఆలయానికి విచ్చేసిన సందర్బంలో ఏమరుపాటుగావున్నటువంటి ఆమె నాలుగు సంవత్సరాల వయస్సు కలిగిని ఆమె కుమారుడ్ని కిడ్నాప్‌చేశారన్న సమాచారంతో పోలీసులు కేసునమోదు చేసి సి.సి పుటేజిని పర్యవేక్షిస్తున్న సమయంలో కీర్తి బండారం బయటపడింది. అప్పటినుండి తప్పించుకు తిరుగుతున్న కీర్తి శుక్రవారం కావడంతో అమ్మవారి ఆలయంలో భక్లులు రద్దీగావుంటారని మరలా తనచేసి వాటిని ప్రదర్శించేందుకు ఆలయానికి రావడంతో అక్కడవున్నటువంటి భక్తులు సిబ్బంది మహిళను గుర్తించి పోలీసులకు సమాచారమందించారు. పోలీసుల విచారణలో గతంలోకూడా కీర్తిమీద దొంగతనాల కేసులువున్నట్లు తాను దొంగిలించిన నగలును డబ్బులకోసం కుదువపెట్టినట్లు వెల్లడైందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారామయ్య తెలిపారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు ఆలయానికి వచ్చే భక్తులు అపరిచితులపట్ల జాగ్రత్తగా వుండాలని ప్రజలను కోరారు.

## మాదకద్రవ్యాల నిషేదంపై సమీక్ష

**నెల్లూరుక్రైమ్, ఏప్రేల్28, ప్రభాతవార్త:**నగరంలోని ఉమోష్‌చంద్ర సమావేశ మందిరంలో జిల్లాస్తాయి మాదకద్రవ్యాల సమన్వయ కమిటి సమావేశం ఎస్.పిడాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ,కలెక్టర్ హరినారాయణ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతు నెల్లూరుజిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చే దిశగ పటిష్ట ప్రణాళికలను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల ప్రభావంవల్ల బావితరాల భవిషత్ అందకారమవుతుందన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారికి ప్రభుత్వ ఆసుపత్రినందు ప్రత్యేక కౌన్సిలింగ్‌కేంద్రం ఏర్పాటుచేసేవిదంగ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని కలెక్టర్ హరినారాయణ తెలిపారు. ఇటీవల పట్టుబడిన గంజాయికేసులలో దాని మూలాలను రాష్ట్ర వ్యాప్యంగ బహిర్గతంచేసి ముద్దాయిలపై కఠినచర్యలు తీసుకునేందుకు సహకరించిన సిబ్బందిని ప్రత్యేకంగ ఆభినందించారు. తల్లిదండ్రులు వేసవి సెలవులలో తమ పిల్లల నడవడిక ప్రవర్తనపై నిఘావుంచాలని కొరారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక నిఘావుంచి గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపాలని సిబ్బందికి సూచించారు. మత్తుపదార్దాలు వాడితేజరిగే దుష్పరిణామాలను వివిరిస్తు పాఠశాలలు, కళాశాలల్గో అవగాహన కల్పించే విదంగ హోర్డింగ్‌లు, ప్లెక్సీలను ఏర్పాటుచేయాలని అదికారులకు ఆదేశాలు జారీచేశారు. 14500అనే టోల్‌ఫ్రీనంబర్‌కు మాదకద్రవ్యాల రవాణ, నిలువచేసిన నల్వలగూర్చి సమాచారం తెలిస్తే ఫిర్యాదుచేయవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగ వుంచుతామని స్పష్టంచేశారు. పోలీస్ ఉన్నతాదికారులు, రెవెన్యూ, అగ్రికల్చర్, కమర్షియల్‌టాక్స్, ఫోస్ట్‌గార్డు అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా గెలుపొందటంలో “అపస్మా” సహకారం మరువలేనిది




**నెల్లూరు, ఏప్రిల్28 ప్రభాతవార్త-విద్య** తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తాను సాధించిన విజయంలో నెల్లూరుజిల్లా ప్రయవేట్ స్కూల్ అసోసియేషన్(అపస్మా) నాయకులు అందించిన సహాయ సహకారాలు ఎన్నటికి మరువలేనని ఎమ్మెల్సీ పర వ్వతరెడ్డి చం ద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్ధానిక ఎంసిఎస్ కళ్యాణమండపంలో అపస్మా జిల్లా అధ్యక్షులు నేతనూతల శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్ని మాట్లాడారు. జిల్లాలో చరి త్ర తిరగరాసిన విజయంలో తనవెన్నంటి ఉంటూ తన విజయంలో కీలకంగా వ్యవహరించిన అపస్మా నాయకులను ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రయివేట్ విద్యాసంస్ధలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రయివేట్ విద్యాసంస్ధల గుర్తింపును పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేయించటంలో విజయం సాధించటం జరిగిందని గుర్తుచేశారు.

అలాగే ఫైర్‌సేఫ్టీ, జిల్లా విద్యాశాఖకార్యాలయంలో అనుమతులు తదితర వాటిని వేగవంతంగా అందించేందుకు నూతన విద్యాన్నాని రూపొందించనున్నామన్నారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ సమావేశంలో సైతం ప్రయివేట్ స్కూల్స్, కళాశాలలను చెత్తపన్నునుండి మినహాయింపు ఇప్పించటంలో తాము విజయం సాధించామన్నారు. విద్యాసంస్ధల డైరెక్టర్ గా అనేక మందికి పేద విద్యార్థులకు రాయితీలపై విద్యను అందించానని, దేవుని దయతో రెడ్‌క్రాస్ చైర్మన్ అవ్వటం జరిగిందని నాటి నుండి కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనుకోని విదంగా ఎమ్మెల్సీ అవకాశం రావటం విజయం సాధించటం పూర్తిగా దైవఅనుగ్రహంగా భావిస్తున్నానని, తనను నమ్మి గెలిపించిన అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. అలాగే ఇంకా సమస్యలు ఏదానా ఉంటే తనను నేరుగా సంప్రదిస్తే వాటి పరిష్కారం కోసం పాటుపతామని స్పష్టంచేశారు. అనంతరం అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు తమ అసోసియేషన్ సమావేశాన్ని నేడు నిర్వహించుకోవటం, ఇందులో అతిరధ మహారధులు పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. తమలో ఒకరైన పర్వతరెడ్డి ఎమ్మెల్సీగా గెలుపొందటం, గెలిచిన వెంటనే హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కృషిచేయటం గర్వకారణమన్నారు. ప్రస్తుతం పరిష్కరించిన సమస్యలతోపాటూ పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

మైదిలి పాటశాల కరస్పాండెట్ మరోహర్‌రెడ్డి స్ధాపించిన ఈ అపస్మా నేడు వందలమంది సభ్యత్వంతో అతి బలమైన సంఘంగా ఆవిష్కృతమైందన్నారు. ఆయన స్ఫూర్తితో పేదలను ఆదుకునేందుకు మనోహర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టులను ఏర్పాటుచేసి ప్రతిఏటా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందరు ట్రస్టును ఆదరించాలని కోరారు. అలాగే అసోసియేషన్ బలోపతానికి అందరూ పాటుపడాలన్నారు. రాష్ట్ర సీనియర్ ఉపాధ్యాక్షులు నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతు ప్రయివేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం శుభపరిణామమన్నారు. అలాగే కరోనా సమయంలో అనేక చిన్న, ప్రయివేట్ పాఠశాలలు ఆర్థికంగా చితికిపోయి మూత పడే స్ధాయికి చేరుకునా న్నయని వీటిని రాయితీలను ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అ నంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఘజమాలలతో , శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపస్మా రాష్ట్ర కోశాధికారి ఎంవి.రావు, రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎంవిఎస్ శర్మ, రాష్ట్ర ఉపాద్యక్షులు బి.శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, సలహాదారుడు శౌర్‌రెడ్డి, దశరదరామిరెడ్డి, వి.వెంకటరామయ్య, జిల్లా కోశాధికారి పివి.కృష్ణారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి హరిబాబు, శివకుమార్, ఉపాధ్యక్షులు రామ్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేదగిరి బ్రహోత్సవాలకు ఎంపీ వేమిరెడ్డికి ఆహ్వానం



**నెల్లూరు సిటీ, ఏప్రిల్28, ప్రభాతవార్త** నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్ధానంలో ఏప్రిల్ 30వ తేదీ నుంచి వార్షిక బ్రహోత్సవాలు సందర్భంగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి రెడ్డి, విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులను ఆలయ చైర్మన్‌సురేంద్రరెడ్డి, కార్యనిర్వహణాధికారి గిరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. శాలువాతో సత్కరించిఆహ్వానించారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు పాముూరు మల్లికార్జునరెడ్డి, ప్రధాన అర్చకులు భాస్కరచార్యులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ల సెల్ఫీవీరులు దమ్ముంటే మద్దూరుపాడు రావాలి






**కావలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** టిడ్కో గృహాల సెల్ఫీ టిడిపి వీరులకు దమ్ముంటే కావలి మద్దూరుపాడులోని పియంఎవై జగనన్న నగర్ టిడ్కో గృహాల వద్దకు రావాలని పురపాలక శాఖా మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఛాలెంజ్ విసిరారు. ఇక్కడికి వచ్చి జగనన్న పాలనలో కల్పించిన వసతుల్ని కళ్లతో చూసి సెల్ఫీ తీసుకోమని ఆయన సవాల్ విసిరారు. జగనన్న ప్రభుత్వం నీతి నిజాయితీ, నిబద్దతకు మారుపేరు అని ఆయన తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడులో 161.11 కోట్లతో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను శుక్రవారం పురపాలక శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. లబ్దిదారుల చేత గృహ ప్రవేశం చేయించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలలో టిడిపి భారీ అవినీతికి పాల్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో జగనన్న ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం దాదాపు 11 వేల కోట్ల రూపాయాల్ని లబ్దిదారుల భారాన్ని ప్రభుత్వమే మోసిందన్నారు. 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్ళ లబ్దిదారుల రుణభారాన్ని ప్రభుత్వం భరించిందన్నారు. టిడ్కో గృహాల లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ ఖర్చు కూడా లేకుండా ప్రభుత్వం చేసిందన్నారు. కావలి టిడ్కో ఇళ్ల ప్రహరీకి 2 కోట్ల రూపాయలు మంత్రి మంజూరు చేశారు. పేద వాని సొంత ఇంటి కల జగనన్న పాలనలో సాకారమైందన్నారు. ఈ ప్రాంతంలో జీప్లస్3 పద్దతిలో మూడు రకాలలో మొదటి ఫేజ్ కింద నిర్మించిన 2 వేల 112 ఇళ్లను ఈ రోజు లబ్దిదారులకు అందజేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. రాష్ట్రంలో 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లకు సంబంధించి లక్షా 40 వేల ఇళ్లపై ప్రభుత్వం 10 వేల కోట్ల రూపాయల భారం భరించి అక్కచెల్లెళ్లకు ఇళ్ల అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఒక్కో ఇంటికి 2 లక్షల 65 వేల రూపాయల రుణాన్ని బ్యాంకుల ద్వారా ఇప్పించడం వల్ల నెలకు 3 వేల రూపాయల వంతున 20 సంవత్సరాలకు ఏడు లక్షల రూపాయలకు పైగా లబ్దిదారులపై భారం పడుతుందన్నారు. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదలపై ఈ భారం పడటం మంచిదికాదని ఆ రుణాన్ని ప్రభుత్వమే భరించి లబ్దిదారులకు ఉచితంగా ఇళ్ల ఇవ్వడం జరిగిందన్నారు.

నేడు ఒక్క రూపాయికే ఈ ఇళ్లను లబ్దిదారులకు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల టిడ్కో ఇళ్ల సంపూర్ణ మౌలిక సదుపాయాలతో పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రికి సన్నిహితుడైన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరిక మేరకు ఈ సముదాయాల ప్రహరీ గోడకు 2 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే కావలి పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ది పనులకు సంబంధించి 45 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగిందన్నారు. నిధుల మంజూరుకు చర్యలు చేపడతామన్నారు. కావలి పట్టణంలో కూరగాయల మార్కెట్‌కు స్థలం కేటాయించాలని మంత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

**ఇద్దరం కలిసి కావలిని అభివృద్ది చేస్తాం: బీద మస్తాన్‌రావు**

రానున్న ఎన్నికలలో ప్రతాప్‌రెడ్డిని గెలిపించకపోతే నన్ను కావలికి రానివ్వరని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు చెప్పడంతో వైసిపి నేతలు ఒక్కసారిగా పెద్దగా నవ్వడం చర్చనీయాంశమైంది. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, తాను ఇద్దరం కలిసి కావలి నియోజకవర్గ అభివృద్దికి పాటుపడతామన్నారు. మా ఇద్దరి మనసులు ఒకటేనన్నారు. ఆయన బెంగుళూరులో, నేను చెన్నైలో బిల్డర్లుగా వుంటూ అక్కడ సంపాదించిన డబ్బు ఇక్కడ ఖర్చు పెడుతున్నామని తెలిపారు. బటన్ నొక్కి మహిళల ఖాతాలలో నిధులు జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షల మందికి ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించే బృహత్తర కార్యక్రమాన్ని జగనన్న చేపట్టడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపిపై, కొన్ని పత్రికలపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాల్ని సంధించారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ది చేస్తున్న ఘనత మనకే దక్కిందన్నారు. జగనన్న పాలనలో 33 లక్షల ఇళ్ళ పట్టాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. టిడిపి పాలన శిలాఫలకాలకే పరిమితమైందన్నారు. జగనన్న పాలనలో శంఖుస్థాపన చేస్తే పనులు శరవేగంగా జరుగుతాయన్నారు. అందుకు నిదర్శనం రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, కావలి ముసునూరులోని జగనన్న మెగా లేఅవుట్ నిర్మాణాలని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను త్వరలో జగనన్న చేతుల మీదుగా మత్స్యకారులకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. సంగం బ్యారేజి నుండి కావలి నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు సమృద్ధిగా అందుతున్నాయన్నారు. కావలిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ది పనులకు నిధులు మంజూరు, ప్రహరీ గోడ నిర్మాణం తదితర సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కావలి మద్దూరుపాడు టిడ్కో ఇళ్ళ సముదాయంలోని 2 వేల 112 ఇళ్లకు తాగునీరు, రోడ్లు, విద్యుత్, మురుగునీటి శుద్ది కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, డైరెక్టర్లు పి.రాఘవరావు, కె.నాగేశ్వరి, టిడ్కో సిఇ గోపాలకృష్ణరెడ్డి, ఎస్ఇ జాన్‌సైమన్, ఇఇ ఉమాశంకర్‌శాస్త్రి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, కావలి ఆర్డీవో శీనానాయక్, మెప్మా పిడి రవీంద్ర, కావలి డిఎస్పీ వెంకట రమణ, తహశీల్దార్ మాధవరెడ్డి, ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసులు, వైసిపి నేతలు, అధికారులు, టిడ్కో లబ్దిదారులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అద్భుత పథకాలు



**పొదలకూరు ఏప్రిల్ 28 ప్రబాతవార్త** రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎవ్వరు ఊహించిన ఆశించిన స్ధాయిలో పలు అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలు అమలౌతున్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రశంసించారు. పొదలకూరు మండలంలోని నందివాయి, అయ్యగారి పాళెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రాబోయే రోజులలో కూడా అభివృద్ధి, సంక్షేమపథకాలు కొనసాగతాయని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో 2024 ఎన్నికలలో వైసిపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమపథకాలనుప ప్రజలు గమనిస్తున్నారు తమ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని తెలిపారు. 28 సంవత్సరాలు తమ కుటుంబం రాజకీయాలకు దూరమైన తమ తండ్రి కాకాణి రమణారెడ్డి మానవతా సంబంధాలు కొనసాగించినందువల్ల మరలా తమ కుటుంబానికి రాజకీయ పునర్జీవం వచ్చిందని అన్నారు. ఈ సందర్బంగా ఈరెండు గ్రామాలలో 90 లక్షల రూపాయాలతో చేపట్టిన అభివృద్ది పనులను ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పలుశాఖల అదికారులు, వైకాపా నాయకులు పాల్గోన్నారు.

## విజిలెన్స్ బృందం వాహనాలు పరిశీలన




**సైదాపురం ఏప్రిల్ 28 ప్రభాతవార్త** మండలంలోని సైదాపురం ఊటుకూరు తురిమెర్ల ,కలిచేడు, గ్రామంలోని మైనింగ్ లోడుతో వెళుతున్న వాహనాలను విజిలెన్స్ బృందం శుక్రవారం తనీఖి చేశారు. ఈ సందర్బంగా విజిలెన్స్ సిఐ పెంచలరెడ్డి మాట్లాడుతు అధికలోడ్లు, మైనింగ్ పర్మిట్ లేని వాహానాలను గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎప్ఆర్ఒ గోపాలకృష్ణా, సిబ్బంది ఉన్నారు.

## దొంగలు దొరికారు

**నెల్లూరుక్రైమ్, ఏప్రేల్28, ప్రభాతవార్త:**చిన్నబజార్ పోలీస్‌స్టేషన్ పరిదిలో వున్నటువంటి చిన్ని పెంపుడు జంతువుల దుకాణంలో లక్షా ఇరవైవేల రూపాయల విలువచేసే ఆరుదైన జాతికి చెందిన కుక్కపిల్లలను ఎవరో గుర్తుతెలియన వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదురావడంతో చిన్నబజారు పోలీసులు కేసునమోదుచేసి ధర్యాప్తుచేయడంతో నిఘా నేత్రంలో వెల్లడైన విషయాలనుబట్టి జులాయిగా తిరుగుతు చెడువ్యసనాలకు బానిసై తిరుగుతున్న ముగ్గురు యువకుల వంశీకృష్ణ, విష్ణుతేజ, మరొకరు మైనర్‌గా గుర్తించారు. వారిని శుక్రవారం అదుపులోకి తీసుకొని వారు దొంగిలించిన కుక్కపిల్లలను నగదును స్వాదీనం చేసుకున్నామని సభ్‌ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు.

## వ్యభిచారగృహంపై పోలీసుల దాడులు

**నెల్లూరుక్రైమ్, ఏప్రేల్28, ప్రభాతవార్త:**నగర డి.ఎస్.పి కార్యాలయానికి కూతవేటు దూరంలోనే కొంతమంది మహిళలు ముఠాగా ఏర్పడి వ్యబిచారగృహం నిర్వహిస్తున్నారన్న నిఘావుంచిన పోలీసులు శుక్రవారం సాయంత్రం ఆగృహంపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో ముగ్గురు యువతులు ఒక విటుడు పట్టుబడినట్లు సమాచారం. ఈయువతులు అందరూకూడా నగరంలోని జ్యోతినగర్ ప్రాంతానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. వీరినుండి మరింత సమాచారం రాబట్టే దిశగ విచారణ చేస్తున్నారు.

# 9 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభం



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్28, ప్రభాతవార్త** వచ్చే నెల 9నుంచి క్షేత్రస్ధాయిలో ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సీఎం త్వరలో ప్రారంభం కానున్న జగనన్నకు చెబుదాం, జగనన్న నిర్మాణాల పూరోగతి, భూహక్కు, భూరక్ష నాడు నేడు అభివృద్ధి పనులు, విద్యాకానుక పంపిణీ అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్ ్స నిర్వహించారు. ఈ సందర్బంగా సీఎం మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్రస్ధాయిలో పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మే9 నుంచి శ్రీకారం చుడుతున్నామని, ఒక హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసి సీఎం కార్యాలయం నుంచి ప్రత్యేక బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయన్నారు. సీఎం ఆఫీస్ నుంచి, సెక్రటేరియట్ నుంచి జిల్లా స్ధాయి, జిల్లా స్ధాయి నుంచి మండల స్ధాయి వరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందన్నారు.

అర్జీదారుడు సంతృప్తి చెందేలా, నిర్ణిష్టమైన పరిష్కారాన్ని సత్వరమే చేపడమే జగనన్న కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. మే 25నుంచి రెండో విడత రీసర్వే ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమైయ్యే లోగా నాడునేడు పనులను పూర్తి చేయాలని, అదనపు తరగతి పనులు, మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి ఇతర మౌళిక వసతులకు ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న విద్యా కానుక కిట్‌ను అందించేందుకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ప్రతి పాఠశాలలో కూడా నైట్ వాచ్‌మెన్ తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నగరపాలక సంస్ధ కమిషనర్ వికాస్‌మర్మత్, ఎఎస్పీ శ్రీమతి హిమవతి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అనాథశ్రామం ఏర్పాటు చేయడం అభినందనీయమం



**సీతారామపురం ఏప్రిల్ 28 ప్రభాతవార్త**సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో మంచికంటి సుబ్బరామ ప్రసాద్‌గుప్తా అనాథశ్రమం5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనాథలకు దుస్తులు పంపిణి చేయడమే కాకుండా గ్రామ ప్రజలకు బోజన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి చింతంరెడ్డి పద్మావతిమాట్లాడుతు ఎన్నో సంవత్సరాల క్రితమే ఉన్న వూరు నుండి ఇతర ప్రదేశాలకు వలస వెళ్లిన ఉన్న ఊరుమీదమమకారంతో కోటి రూపాయాలతో అనాథశ్రమం నెలకొల్పి సేవ చేయడం ఎంతో ఆనందం కలిగిస్తుందని అన్నారు.ఎంతో మంచి మనస్సుతో మంచికంటి సుబ్రమణ్యం తన కుమారుడు సుబ్బరామ ప్రసాద్‌గుప్తా జ్ఞాపకార్ధంఅనాథశ్రమం ఏర్పాటు చేసి ఎంతో మంది అనాథలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.సుబ్బరామ ప్రసాద్‌చిత్రపటానికి నివాళులర్పించి ఆశ్రమం దాత సు బ్రమణ్యంను పూలమాల శాలువాలతో సత్కరించి ఆయన గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి,కందుకూరు బాలసుబ్రమణ్యం, ఉమాదేవి, వేముల రాజలక్ష్మీ,బసరెడ్డి కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మోడీని గద్దె దించండి....దేశ ప్రజలను కాపాడండి



**గుడ్లూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త** : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మండలకేంద్రమైన గుడ్లూరులో సీపీఎం,సీపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ప్రనభుత్వ కార్యాలయాలకు,ప్రజలకు,వ్యాపార వర్గాలకు కరపత్రాలు పంపిణీచేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కన్వీనర్ వెకంటేశ్వర్లు మాట్ల డుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మోడీ విధానాలను వ్యతిరేకంగా ఏప్రిల్ 14 నుండి 30వరకు వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.అందులో భాగంగా గుడ్లూరులో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ,ప్రజలకు భారాలు వేసి ఇబ్బంది పెడుతుందని అన్నారు.ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి మోడీ అన్యాయం చేస్తుంటే వైసీపీ,టిడిపి, మోడీకి జపం చేస్తూ ఆంధ్రప్రజలను మోసం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జాలయ్య,స్టాలిన్,దామా కృష్ణయ్య,లక్ష్మీ,సీపీఐ మండల కార్యదర్శి జలదంకి రమణయ్య పాల్గొన్నారు.

## సేవలను పెంచండి



**వరికుంటపాడు,ఏప్రేల్28,ప్రభాతవార్త**గ్రామ సచివాలయాలలో అందించే సేవలను మరింత పెంచాలని తహసిల్‌దార్ అబ్దుల్ హమీద్ అన్నారు.శుక్రవారం మండలంలోని తోటలచెరువుపల్లి గ్రామ సచివాలయాన్ని తహసిల్‌దార్ ఆకస్మికంగ తనిఖీచేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సలహాలు,సూచనలు అందజేశారుఈసందర్భంగ ఆయన మాట్లాడుతు సచివాలయ వ్యవస్థద్వారా సామాన్య ప్రజానీకానికి అనేక రాకాల సేవలు అందిస్తుందని కాబట్టి సిబ్బంది అందరు సమన్వయంలో పనిచేసి సర్వీసులను పెంచాలన్నారు.ప్రతివక్కరు తప్పనిసరిగ విధులకు హాజరై బయోమెట్రిక్ హాజరువేయాలని చెప్పారు.అనంతరం స్తానికి వై.సి.పి నేతలుఅనేక సమస్యలపై చర్చించారు.ఈకార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి గడ్డం సంపూర్ణ,మండల సర్వేయర్ శ్రీనివాసులు,వి.ఆర్.ఒ కొండయ్య,మాజీ ఎ.ఎమ్.సిడైరెక్టర్ దాసరి ఎర్రవోబయ్య,వైకాపా నేత పగడాల వరలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లి,దండ్రుల సమావేశం

**వరికుంటపాడు,ఏప్రేల్28,ప్రభాతవార్త**మండలంలోని మహమ్మదాపురం ప్రాదమిక పాఠశాలలో ఎం.ఇ.ఒ షేక్ షావుద్దీన్ ఆధ్వర్యంలో ఫెర్పామెన్స్ ఎవాల్యూషన్‌టూల్ అనే అంశంపై తల్లి,దండ్రుల సమావేశాన్ని నిర్వమించారు.ఈసందర్భంగ ఎం.ఇ.ఒ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యఅందుతుందని నాడు,నేడు పదకంద్వార పాఠశాల అభివృద్ధి జరిగింది కాబట్టి ప్రతివక్క విద్యార్ధి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునేల ప్రోత్సహించాలని తల్లి,దండ్రులకు సూచించారువిద్యార్ధుల ప్రగతిపై తల్లి,దండ్రులకు వివరించారు.ఈకార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బి.రమాదేవి,ప్రదానోపాద్యాయులు ఎన్.శ్రీనివాసులు,విద్యాకమిటిచైర్మన్ నాగేంద్ర,విద్యార్ధుల తల్లి,దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలిక్వారి తెల్లరాయి అక్రమ రవాణ



**మనుబోలు,ఏప్రేల్28,ప్రభాతవార్త:** మండలంలోని జట్లకొండూరు పంచాయతి కుడితిపల్లి గ్రామ భూములలో నకిలీక్వారి నిర్వహిస్తున్నారు.వీరంపల్లి రోడ్‌లో వివాదాస్పద భూమిలో ఈతెల్లరాయి అక్రమ రవాణా జరుగుతుంది గత7 నెలలనుండి ఇక్కడ తెల్లరాయి నిల్వచేసి వాటిని పగలగొట్టి యూనిట్‌లగా చెన్నైకి తరలిస్తున్నారు.జల్లాలోని వివిద గనులనుండి రాత్రివేళ అక్రమంగ రాళ్ళను నిల్వవుంచి ఎదేశ్చగా వ్యాపారం చేస్తున్నారు.ప్రభుత్వ గనుల,కనిజ మైనింగ్ అనుమతులు లేకుండ రాజకీయ పలుకుబడితో ఈఅక్రమ మినరల్ వ్యాపారం జరుగుతున్నాట్లు ఆరోపణలు వున్నాయి.వెంకటగిరికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడుఈవ్యాపారాన్ని చేస్తున్నట్లు చెబుతున్నారు.అదికారపార్టీకి చెందిన ఆరాజకీయనాయకుడి భార్య ఈ క్వారి నిర్వహిస్తున్నట్లు సమాచారం.కాగితాలపూడి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనేవ్యక్తి తమయజమాని అదికారపార్టీకి చెందిన నాయకుడని తమతెల్లరాయి వ్యాపారానికి అన్ని అనుమతులు వున్నాయని చెబుతున్నాడుఇంతబహిరంగంగ ఈవ్యాపారం జరుగుతున్న ఇటు రెవెన్యూ అదికారులు,అటు మైనింగ్ అదికారులు అదికారపార్టీ నాయకుడికి భయపడి తనిఖీలు చేయడంలేదన్న విమర్శలు వున్నాయి.ప్రస్తుతం వేసవికాలం కావడంతో రాయి ఎండకు వేడెక్కి కాలుతుండడంతో కూలీలు ఈపనులకు రాకపోవడంతో తాత్కాలికంగ నిలిచిపోయాయి.ఈక్వారీపైన మైనింగ్ అధికారులు పరిశీలించి నిజానిజాలు నిర్ధారణ చేయాలని అక్రమ మైనింగ్ క్వారీపైన చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తిచేస్తున్నారు.

# గర్భవతులకు సకాలంలో పోషణ ఆహారాన్ని అందిచండి



**ముత్తుకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:** గర్భవతు ల కు,బాలింతలకు సకాలంలో పౌష్టికాహారాన్ని అం దించాలని అంగన్వాడి సూపర్వైజర్ లలితాంబ అన్నారు.శుక్రవారం ముత్తుకూరు మండలంలోని లింగాయపాలెంలో సెక్టర్ మీడింగ్ జరిగింది.ఈ మీ టింగ్‌కి అంగన్వాడీకార్యకర్తలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా లలితాంబ మాట్లాడుతూ పిల్లలకు పౌష్టి కాహారం అన్ని అంగన్‌వాడీకేంద్రాల్లో పుష్కలంగా అందించడం,ప్రతి రోజూ ఎంతమందికి పౌష్టికాహారం అందిస్తున్నాము అనే విషయంపైలిస్‌ట నమోదు చేయాలని,స్టాక్ ఎట్టిపరిస్థితుల్లో పెట్టు కోవద్దని అంగన్వాడి కార్యకర్తలకు సూచిం చారు.ఏమైనాసమస్యలు ఉంటే తమ దృష్టికి తీసు కువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఇంచార్జి సూ పర్వైజర్ రాజేశ్వరి,అంగనా వ్వడి కార్యకర్తలు సుమల త,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఇంటూరి రాజేష్



**క ందుకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని 14వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన బూసి చిన్న కోటేశ్వరరావు వృత్తి భాగంగా ఖమ్మంలో బేల్దారి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు.ఇటీవల ఓ యాక్సిడెంట్‌లో కాలు చెయ్యికిబాగా దెబ్బలుతగలడంతో కుటుంబం జరగడం కూడా కష్టంగా ఉన్న తరుణంలో బూసి చిన్న కోటేశ్వరరావు కుటుంబానికి 10వేల రూపా యల ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటు కున్నారు టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్

# టిడిపి గెలుపుకోసం పాదయాత్ర

**వెంకటాచలం ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు కావాలని వెంకటాచలం మండలంలోనే టిడిపి మండలాధ్యక్షులుగుమ్మడి రాజాయాదవ్ మిత్రమండలి బృందం శుక్రవారం అనేకపల్లి నుండి పాదయాత్రగా తిరుమలకు బయలుదేరారు.సర్వేపల్లి నియోజకర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలుపుకోసం తిరుమలకు వెళ్లి వెంకటేశ్వర్లు స్వామిని దర్శించుకొని పూజలు చేయనున్నట్లు వారు తెలిపారు.రాష్ట్రాన్ని కాపాడాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడ్ని గెలుపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.యువత అదిక సంఖ్యలో టిడిపి పార్టీలో చేరేందుకు ఉత్సహం చూపుతున్నారని 2024లో ముఖ్యమంత్రిగా చంద్ర బాబు కావడం తధ్యమని అన్నారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట మస్తానయ్య,గుమ్మ పెంచలయ్య, హరిప్రసాద్,హరికృష్ణా,లోకేష్,పవన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

**సైదాపురం ఏప్రిల్ 28ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌వైజిపాళెం గ్రామంలో ఏపిబి చైర్మన్ గుంటమడుగు శ్రీనివాస్‌రాజు ఆద్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ యాక్షన్‌ప్లాన్‌పై సిబ్బంది శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా నవధాన్యల సాగు వలన కలుగు లాభాల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి సుబ్బయ్య,హార్టికల్చర్ అసిస్టెంట్ మదన్,అర్చన, వెంకటేశ్వర్లు,శోభనా చాంద్‌భీ,మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జగనన్నే మా నమ్మకం మంచి కార్యక్రమం

కోవూరు, ఏప్రిల్ 28ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జననన్నే మా నమ్మకం కార్యక్రమం ప్రజల మద్దతుతో పూర్తిస్థాయిలో విజయవంతం అయిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైసీపీ నాయకులు పుచ్చలపల్లి వెంకటరమణారెడ్డి, మండల కోశాధికారి ఎం. వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్, కొండా వెంకటేశ్వరరావులు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయం-3 పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినంది స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచా యతీ రాజ్ విభాగం అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్‌లు ఉన్నారు.



# అంగన్‌వాడీ చిన్నారులకు ఆధార్ తీయించండి

**బుచ్చి ఏప్రిల్ 28 ప్రబాతవార్త** అంగన్‌వాడీ కేంద్రంలో ఉండే ప్రతి చిన్నారికి అదార్‌ను పొందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్‌డిజి సర్వే త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎస్ఇసిసి కో ఆర్డినేటర్ జూపల్లి బాలకృష్ణా తెలిపారు.బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని ఐసిడిఎస్ సిడిపిఒ కార్యాల యంలో మరియు దామరమడుగు సెక్టార్ జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్‌డిజి 0-5 సంవత్సరాల సర్వే త్వరితగతిని పూర్తి చేయాలని అన్నారు.అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు బర్త్‌సర్టిఫికేటు ఆదార్ లేని పిల్లల్ని గుర్తించి సచివాలయం మహిళా పోలీసు డిజిటల్ కార్యదర్శి పిల్లలతల్లిదండ్రులు అందరిన సమన్వయ పరిచి తగిత ధృవీకరణ పత్రాల ద్వారా ఆధార్ పొంది ఎస్ డిజి సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బుచ్చి,దా మరమ డుగు, దువ్వూరు,రేబాల సెక్టార్ల సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బం ది,వాలింటర్లు ,డిజిటల్ అసిస్టెంట్లు ,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పెనుగొండ వాసవీమాత అఖండ జ్యోతికి వనితా లెజండ్స్ స్వాగతం

**కావలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** పెనుగొండ నుండి చెన్నైకి వెళ్తున్న వాసవీమాత అఖండ జ్యోతికి కావలిలో శుక్రవారం వాసవీ వనితా లెజండ్స్ మహిళలు స్వాగతం పలికారు. అమ్మవారి జ్యోతిని కావలి కన్యకా పరమేశ్వరి ఆలయానికి తీసుకొచ్చి విశేష పూజలు నిర్వహించారు. వాసవీ వనితా లెజండ్స్ క్లబ్ బాధ్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అమరా విజయలక్ష్మి, పెండ్యాల వేమాకుమారి, మట్టా పార్వతి, ఒరుగంటి సుష్మాదేవి, శమంతకమణి, నల్లూరి లక్ష్మి, పేరూరి వసుంధర, మట్టా దీప్తి, గాదంశెట్టి నివాసలక్ష్మి, తదితర మహిళలు అమ్మవారి జ్యోతిని పట్టుకొని ఆలయానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు చీదెళ్ల రామచంద్రరావు,నల్లూరు రోశయ్య, బొగ్గవరపు సత్యనారాయణ, తిరివీధి ప్రసాద్, గాదంశెట్టి మధు, యేల్చూరి రవి, మట్టా మల్లికార్జున, ఒరుగంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. జై వాసవీ మాత గీతాలాపన హోరులో అమ్మవారి అఖండ జ్యోతి ఊరేగింపు సాగింది.



# త్రైత సిద్ధాంత క్యాలెండర్ ఆవిష్కరణ

**కొడవలూరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** శోభకృత్ నామ సంవత్సర త్రైత సిద్ధాంత కాలమానికల ఆవి ష్కరణ, వితరణ కార్యక్రమం త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీ ఆచార్య ప్రబోధా నం ద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో (త్రైత శకం-45) త్రైత సిద్ధాంత తెలు గు యుగాది క్యాలెండర్‌ను కొడవలూరు మండలంలోని, కొడవలూరు పోలీ స్స్టేషన్ నందు శుక్రవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమతి సభ్యులు, ఎస్సై సుబ్బారావు చేతుల మీదగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ క్యాలెండర్‌ను పోలీస్ సిబ్బందికి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శాంతికి, తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు రమాదేవికి మరియు సిబ్బందికి వితరణ చేయడం జరిగింది. సేవాసమతి సభ్యులు మాట్టాడుతూ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు స్వామివారు ంచిం చిన ఈ జ్ఞాన తెలుగా కాల సూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సర ళమైన భాషలో అర్ధం అయ్యే విధానంగా రూపొందించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమతి నెల్లూరు కమిటీ అధ్యక్షులు డి. సూరమౌళి మరియు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుదాం



**బిట్రగుంట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి దేశాన్ని కాపాడుకోవాలని సిపియం పార్టీ నేతలు పిలు పునిచ్చారు. సిపియం పార్టీ తలపెట్టిన ప్రచా రభేరి కార్యక్రమంలో భా గంగా మండలంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎం డగడుతూ ఆటోల ద్వారా ప్రచారం నిర్వ హి స్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాదం పేట్రేగిపోయాయని దు య్యబట్టారు. కార్పొరేట్ వ్యక్తులకు, సంస్థలకు దేశ సందను దోచిపెడుతూ సామాన్యుల జీవన ప్రమాణాలు సన్నగిల్లేలా చేశారని ఆరో పించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సామాన్యుడు బతకలేని స్థితిలో వున్నాడని విమ ర్శించారు. ఇటువంటి విధానాలు అవలంభిస్తున్న బిజెపిని సాగనంపేందుకు అందరు సమాయత్తం కావాల న్నారు. ఈ ప్రచారభేరిలో సిపియం డివిజన్ నేత తాళ్ళూరు మాల్యాద్రి, మండల సిపియం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్లా నరహరి తదితరులు పాల్గొన్నారు.

## జక్కేపల్లిగూడూరు సచివాలయం తనిఖీ




**బిట్రగుంట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** బోగోలు మం డలం జక్కేపల్లిగూడూరు సచివాలయాన్ని ఇన్‌చార్జ్ ఎంపిడివో శ్రీదేవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరుతో పాటు పలు రికార్డుల ను పరిశీలించిన అనంతరం చెత్త నుండి సంపద త యారీ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సంద ర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేయడంతో పాటు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జగనన్న ఇళ్ల స్థలాలు పరిశీలించిన ఎంపిడిఒ



**ఉదయగిరి ఏప్రిల్ 28 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామంలో జగనన్న ఇళ్ల స్దలాలను ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ ఆఖస్మికంగా తనీఖి చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు వారికి కేటాయించిన ప్లాట్లలలో వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని పంచాయితీ కార్యలయం నుండి పోజిషన్ సర్టిఫికేటు తీసుకోవాలని తెలిపారు. గండిపాళెంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ఆయన డాక్టర్ శిల ్ప కళారెడ్డిని ఆసుపత్రి లోని సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ తరపున ఆసుపత్రికి సంబంధించి ఏమైనా వర్కులు పెండింగ్ ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే అదికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశంగా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గండిపాళెం సర్పంచ్ రాపల్లి భారతి, పంచాయితీ కార్యదర్శి అమర్‌నాద్‌రెడ్డి, గ్రామస్తులు ,వాలంటరీలు తదితరులు పాల్గోన్నారు.

## హాస్టల్ కాపలాదారుడు కోటేశ్వరరావును విధుల నుండి తొలగింపు

**కావలి రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** కావలి ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం నెం.1లో కాపాల దారుడుగా పనిచేస్తున్న గూనా కోటేశ్వరరావు నెల రోజులకు పైగా విధులకు హాజరుకాకపోవడంతో ఆయనను విధుల నుండి నెల్లూరు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి తొలగించారని కావలి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ కె.సుధాకర్ తెలిపారు. కోటేశ్వరరావును ఈ ఏడాది మార్చి 1వ తేది నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. కాపలాదారుడు కోటేశ్వరరావు తన నివాసంలో అందుబాటులో వున్నా కూడా సస్పెండ్ ఆర్డర్ కాపీని తీసుకోకుండా తిరస్కరించాడని వసతి గృహ సంక్షేమ అధికారి ఎ.సాల్మన్‌రాజప్రియ ఫోటో సహితంగా తెలియపర్చడం జరిగిందని తెలిపారు. ఈ సస్పెండ్ కాపీని కోటేశ్వరరావు ఇంటి గోడ మీద హాస్టల్ నోటీసు బోర్డులో, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కార్యాలయ నోటీసు బోర్డులో సమాచార నిమిత్తం అంటించడం జరిగిందని తెలిపారు.

## ఆర్‌ఎస్‌ఆర్‌లో ఘనంగా స్పోర్ట్స్‌డే



**బిట్రగుంట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కావలి రూరల్ సిఐ యం.రాజేష్ మాట్లాడుతూ క్రీడలు ప్రతి మనిషికి ఎంతో దోహదపడతాయని వీటి వల్ల శారీరక సామర్ధ్యం, మానసిక ఉల్లాసం, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు కూడా వృద్ధి చెందుతాయన్నారు.

ఇటీవల జరిగిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్ధులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.ఎన్.రెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, ఎవో రమణారెడ్డి, బిట్రగుంట ఎస్ఐ ఆదిలక్ష్మి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎ.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, ఏప్రిల్ 28ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని గృహ నిర్మాణ శాఖ ఈఈ నరసింహులు అన్నారు. కోవూరు మండలంలోని నందలగుంట , గుమ్మలదిబ్బ , చెర్లో గాంధీ సంఘం ప్రాంతాల్లోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు ఇచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేఅవుట్ అధికారులు కూడా లబ్దిదారుల్లో మరింత అవగాహన పెంచి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేందుక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## ప్రతి ఒక్కరికీ క్రీడాస్ఫూర్తి తప్పనిసరి



**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**క్రీడలు నాయకత్వ లక్షణాలను, నిర్వహణ సామర్ధ్యాన్ని , క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని, విద్యపై ఏకాగ్రతను పెంచుకోవాలని క్రీడలు దోహదం చేస్తాయని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం క్రీడావార్షికోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపై ఏకాగ్రతను పెంచుకోవడానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. నిబంధనల ప్రకారం ఆడే క్రీడాకారులకు వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ముఖ్యంగా గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించే తత్వం విద్యార్థుల్లో పెంపొందుతుందన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఇంటర్ ఫలితాల్లో విజయం సాధించలేని అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం విచారకరమన్నారు. క్రీడల్లో విద్యార్థులు పాల్గొనడం ద్వారా జీవితంలో సవాళ్లను, ధైర్యంగా ఎదుర్కొని నిలిచే ఆత్మస్థైర్యం అలవడు తుందన్నారు. డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. తమ కళాశాల సాంకేతిక విద్యపై మాత్రమే కాకుండా విద్యార్థుల్లోని అన్ని అంశాల్లో అభివృద్ధి చెందే దిశగా కృషి చేస్తుందన్నారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేసిన అనంతరం కళాశాల క్రీడా పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ క్రీడా వేడుకల్లో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ బాస్కెట్ బాల్ గేమ్ నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. అనంతరం క్రికెట్ పోటీలను కోవూరు సీఐ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయ్‌శంకర్‌రెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ కుమార్, తదితరులు ఉన్నారు.

## నిధుల విడుదలకు మార్గం సుగమం

### వార్తకు స్పందన




**కోవూరు, ఏప్రిల్ 28ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని రైతుభరోసా కేంద్రానికి సంబంధిత ఇంటి యజమాని తాళాలు వేసి విషయమై ఇనమడుగు రైతు భరోసా కేంద్రాలకు తాళాలు అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. ఈ మేరకు జిల్లాకు అవసరమైన నిధుల విడుదలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు పచ్చజెండా ఊపారు. ఈ మేరకు జిల్లాకు 1.63 కోట్ల నిధులు మంజూరుకు ఎట్టకేలకు చర్యలు తీసుకోడవం పట్ల రైతుభరోసా కేంద్రాలు అద్కె ఇచ్చిన యాజమానుల్లో ఆనందం వెల్లివిరిసింది.

## నిరంజన్‌బాబురెడ్డి నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 28ప్రభాతవార్త :** కోవూరు జంగంవీధికి చెందిన వైసీపీ నాయకుడు అంజన్‌రావు మాతృమూ ర్తి రమణమ్మ శుక్రవారం మృతి చెం దారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్ బా బురెడ్డి ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిరంజీవి, ప్రసాద్, అంజన్‌రావు తదితరులు ఉన్నారు.

## జొన్నవాడ ఆలయం సిబ్బందికి యూనిఫారం పంపిణి



**బుచ్చి ఏప్రిల్ 29 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి కొలన్ పూజితమ్మ నూతన యూనిఫారంలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు ఆమె దాతృత్వానికి దన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## మన్‌కీ బాత్‌ని వీక్షించండి.ఆలకించండి

**నెల్లూరు ఏప్రిల్ 28, ప్రభాతవార్త-వైద్యం** ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన మనస్సులోని మాటని ప్రజలతో పంచుకునేందుకు మన్‌కీబాత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్రఉపాధ్యక్షురాలు కాకు.విజయలక్ష్మి శుక్రవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ కార్యక్రమం ఈనెల 30తేదీతో నూరు భాగాలుపూర్తి చేసుకుంటున్న తరుణంలో మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రజలందరు మోదీ మాటలను రేడియో, టెలివిజన్, చెరవాణిల ద్వారా వీక్షించి, ఆలకించి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాకు.విజయలక్ష్మి ఆ ప్రకటనలో ప్రజలను కోరారు.

**పాస్‌పోర్టు పోయినది**
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా తోటపల్లి గూడూరు మండలం, చిన్న చెరుకూరు గ్రామ కాపస్తుడైన **గెమిడి శీనయ్య తండ్రి లేట్ గెమిడి రమణయ్య** అను నేను నాకు సంబంధించిన పాస్‌పోర్టు నెం. **H1044853 తే.19-04-2023**దిన నెల్లూరు రైల్వేస్టేషన్ దగ్గర పోయినది. నా యొక్క పాస్‌పోర్టు ఎవ్వరికైనను దొరికిన యెడల ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.
**సెల్: 92936 00828**

**లింక్ డాక్యుమెంట్లు పోయినది**
కావలి, పాతవూరు డో.నెం.1-15-2, బేదంశెట్టి శివకుమారి తండ్రి యోగయ్యకు సంబందించిన నెంరు: 729/2009,1655/2000 గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు ఇల్లు మారుతుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు. సెల్: 8885052088

## మేయర్‌పై దాడి అనిల్ కుట్రే

**నెల్లూరు ఏప్రిల్ 28, ప్రభాతవార్త-వైద్యం** గిరిజన మహిళా నగర మేయర్ పోట్లూరి.స్రవంతిపై కార్పొరేటర్ల చేసిన దాడి మాజీమంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ కుట్రలో భాగమేనని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. నగర ఎమ్మెల్యే నగరాభివృద్ధిని మరచిపోయి నాలుగేళ్ళు పూర్తి అయిందన్నారు. అభివృద్ధి చేయలేకపోయినా దాడులను నిర్విఘ్నంగా చేయిం చడంలో సిద్ధహస్తుడన్నారు. షాదీ మంజిల్ నిర్వహణకు టెండర్లు పిలిపించేందుకు అనిల్ కుట్రలు చేశాడని ఆరోపించారు. అప్పటి మంత్రి నారాయణ, మేయర్ అబ్దుల్‌అజీజ్, నుడా చైర్మన్‌గా తాను శ్రమించి షాదీ మంజిల్ నిర్మాణాలకు కృషి చేశామన్నారు. దాన్ని మేయర్ స్రవంతి అడ్డుకోవడంతో ఎమ్మెల్యే అనిల్ కోపంతో కార్పొరేటర్లతో దాడి చేయించాడన్నారు. దాన్ని ఎవ్వరు క్షమించరని కోటంరెడ్డి అన్నారు. గిరిజన మహిళ ప్రజా ప్రతినిధులపై వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ చిన్నచూపే చూస్తోందన్నారు. ఆమెపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చెయ్యాలని ఆయన ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి



**సైదాపురం ఏప్రిల్ 28 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని మాజీ ఎమ్మేల్యే వెంకటగిరి టిడిపి ఇన్‌చార్జి కురుగుండ్ల రామకృష్ణా తెలిపారు. స్దానిక పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆ ద్వర్యంలో పార్టీనాయకులకు, కార్యకర్తలకు, క్లస్టర్ ఇన్‌చార్జిలకు యూనిట్ ఇంచార్జిలకు బూత్ కన్వీనర్లకు గ్రామ కమీటి అద్యక్షులకు మండల స్దాయి విస్ ్తత సమవేశం శుక్రవారం నిర వ్రహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు వైసిపి పరిపాలన గడిచిన నాలుగు సంవత్సరాలలో ఎక్కడ పిడికిడి మట్టి వేసిన పాపన పోలేదని అభివృద్ధి శూన్యం అని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు పార్టీ గెలుపుకోసం శ్రమించి రాష్ట్ర అభివృద్ధి కొరకు పార్టీ జాతీయ అద్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. మే 2 వ తేదిన వెంకటగిరి నియోజకవర్గంలో జరిగే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నారా చంద్రబాబునాయుడు పాల్గోంటారని సైదాపురం నుండి సుమారు 5 వేల మంది కార్యకర్తలతో జనసమీకరణ చేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ సీని యర్‌నా యకులు సుబ్రమణ్యంరాజు, దిలీప్ చౌదరి, నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, కృష్ణమనాయుడు, మస్తాన్‌నాయుడు ,సురేంద్ర, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, రమణయ్య నాయుడు, కిరణ్‌కుమార్‌యాదవ్, దశయ్యనాయుడు, కోటయ్య, కెపి రాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## దళితులను కించపరిస్తే సహించం



**బుచ్చి ఏప్రిల్ 28 ప్రభాతవార్త** దళితులను కించపరిస్తే సహించేది లేదని దళిత బహుజన సేవా స ంఘం జిల్లా అద్యక్షులు దాసరి బాబురావు, ఉపాద్యాక్షులు శివరామ్, రిటైడ్ ఎలక్ట్రసిటి ఎంప్లాయిర్ వెంకటస్వామి, మేకల రమణయ్య హెచ్చరించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతుదళితనాయకుడు వీరిచలపతిరావుని పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కుక్కలు అంటు సంబోధించడం సబబుకాదని అన్నారు. ఆయన క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కూడ దళితులను అవమానించే విధంగా మాట్లాడి ఉన్నారని ఇందుకు దళితులు సరైన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆళ్ల అంకుల య్య, వడ్డి మాల్యాద్రి, జ్యోతి చెన్నయ్య, పైడిపాటి రమణయ్య, బి బాస్కర్, తదితరులున్నారు.

## విద్యుత్ కనక్షన్‌లేని సచివాలయం



**ఉదయగిరి ఏప్రిల్ 28 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గుడినరవలోని నూతన సచివాలయ భవ నానికి విద్యుత్ కనక్షన్ లేకపోవడంతో సచివాల యంలో జరగవల్సిన వివిద రకాల ఆన్‌లైన్ సేవలు గత నాలుగు నెలల నుండి నిలిచిపోయాయి .సచి వాలయ వ్యవస్ద దేశానికి ఆదర్శమంటు ఉపన్యా సాలు ఇచ్చే పాలకులకు క్షేత్ర స్దాయిలో ఎదుర్కొం టున్న కష్టాలుకనిపించడం లేదని తిరుమాలపురం పంచాయితీ గుడినరవ గ్రామ ప్రజలు వాపో తున్నారు. జనవరిలో ప్రారంభమైన సచివాలయం రైతు భరోసా కేంద్రం విలేజి హెల్త్ క్లీనిక్ సెంట ర్లకు నేటి వరకు విద్యుత్ సౌకర్యం లేదు. ఈ మ ద్య కాలంలో విలేజి హెల్త్ క్లీనిక్‌లో 8 నెలల గర్భిణి స్త్రీకి సెలైన్ ఎక్కించే క్రమంలో కరెంటు లేక ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులకు గురి కావడం చర్చిన్యాంశం అయినది. పంచాయితీ నిధులను ఉపయోగించుకొని కొత్త కరెంటు కనక్షన్ తీసుకోవల్సిందిగా ఎంపిడిఒ కార్యాలయం సూచించినా పంచాయితీ వారు పట్టిపట్టనట్లు ఉంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన పంచాయితీ వారు గ్రామంలో రెండు బోర్లు పూర్తిగా చెడిపోయి ఉన్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయానికి విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రధానోపాధ్యాయులతో సమావేశం

**ఉదయగిరి ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని విద్యాశాఖా కార్యలయంలో మండలంలోని ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని మండల విద్యా శాఖాధికారి షేక్ .మస్తాన్‌వలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతు పాఠశాల ప్రధానో పాధ్యాయులు వేసవి శెలవలకు సంబంధించి విద్యార్దులు పాటించవలసిన నియమనిబంధనలు సోషల్ ఆడిట్‌కి సంబంధించిన శిక్షణా కార్యక్రమాం మనబడి- నాడు నేడు కార్యక్రమాలను జూన్ 5 లోపల అన్ని రకాల పనులు పూర్తి చేయాలని సూచించారు. శనివారం రోజు అన్ని స్కూల్స్‌లో మెగా పెరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్దుల యొక్క ప్రతిభ వార్షిక ప్రగతిని తెలియజేసి తల్లిదండ్రుల ఆద్వర్యంలో వార్షిక కార్డులు అందజేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గోన్నారు.

## పాతకడపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం



**బిట్రగుంట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని పాతకడపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని గత మూడు సంవత్సరాల కాలంలో తమ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు వివరించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలే కాకుండా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. ఎన్నికల హామీలను 98 శాతం పైగా అమలు చేసి దేశంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఆయన వెంట మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరఘు, ఇన్‌చార్జ్ ఎంపిడివో శ్రీదేవి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఆదిలక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామకాపులు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి



**కోవూరు, ఏప్రిల్ 28ప్రభాతవార్త** : ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే ఉంటాయని రిటైర్డ్ ఓఎస్‌డీ పెంచల్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని ఇనమడుగు సెంటర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఎంవీఆర్ వేర్ హౌసింగ్ అధినేత ఎం. వెంకటేశ్వరరావు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే వివిధ రకాల చాక్లెట్లు , విద్యాపరమైన వస్తువులను ఆయన తన సొంత నిధుల నుంచి పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా తాము పడే కష్టాన్ని పిల్లలకు తెలియకుండా పెంచరాదన్నారు. విద్యార్థులు కూడా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ దశలోనే ప్రతి విద్యార్థి రానున్న రోజుల్లో తాము ఏ రంగంపై మొగ్గు చూపాలో నిర్ణయించుకునే అవకాశం ఉంటుందన్నారు. దానికి అనుగుణంగా పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మోడరన్ స్కూల్ అధినేత వి. విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి బాటలు వేస్తున్న వెంకటేశ్వరరావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఆయన తల్లిదండ్రులు లేని 7 మంది విద్యార్థులను తన అక్కున చేర్చుకుని వారి విద్యకు అవసరమైన నిధులను సమకూరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. అటువంటి వ్యక్తులు సమాజంలో కొందరే ఉంటారన్నారు. ఎంవీఆర్ వేర్ హౌసింగ్ అధినేత ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఎన్ని కష్టాలు ఎదురైనా దానిని సాధించినప్పుఏ మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రస్తుతం పెద్ద పెద్ద పదవుల్లో ఉన్న వారంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అన్నారు. అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇంకా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుంధతి, రవికుమార్, ఉపాధ్యాయులు ప్రసంగించారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా




**కోవూరు, ఏప్రిల్ 28ప్రభాతవార :** కోవూరులోని ఇనమడుగు సెంటర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోవిద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు సభను అలరింపజేశాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమలోని అన్ని కళలను బయటకు తీసి ప్రశంసలు కూడా పొందారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఓఎస్‌డీ పెంచల్‌రెడ్డి ఎంవీఆర్ వేర్ హౌసింగ్ అధినేత ఎం. వెంకటేశ్వరరావ్‌మోడరన్ స్కూల్ అధినేత వి. విజయకుమార్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుంధతి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉన్నారు.

## కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన చిట్టేటి



**నెల్లూరు ఏప్రిల్ 28, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా ముదిరాజ్ సాధికార సమితి సభ్యుడిగా నియమితులైన చిట్టేటి.సురేంద్రబాబు మాజీ మంత్రి కొల్లు.రవీంద్రను విజయవాడలో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగాకలిశారు.ఈ సందర్భంగా కొల్లు.రవీంద్రను సురేంద్రబాబు శాలువాను కప్పి ఆయనను సత్కరించారు. ఈ సత్కారంలో సురేంద్రతోపాటు నెల్లూరు పార్ల మెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్.అల్లాబక్షు, నెల్లూరు పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జలదంకి.సుధాకర్‌లు ఉన్నారు.

# డిఎస్పీ కండే శ్రీనివాసులును సన్మానించిన జర్నలిస్టులు

**కందుకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త**కందుకూరు డిఎస్పీ కండే శ్రీనివాసులును శుక్రవారం జర్నలిస్తులు ఘనంగా సన్మానించారు.3ఏళ్ళు విజయవంతంగా విధి నిర్వహణ పూర్తి చేసుకున్న శ్రీనివాసులును రాజమండ్రి అర్బన్ డిఎస్పీగా బదిలీ చేస్తూ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ నేపథ్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకుచెందిన జర్నలిస్టులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో డిఎస్పీ శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై హనీఫ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద భాధితురాలాకి రెడ్‌క్రాస్ చేయూత



**జలదంకి,ఏప్రేల్28,ప్రభాతవార్త:**స్తానిక గట్టుపల్లి రోడ్ సమీపాన పూరిగుడెసెలో నివాసముంటున్న వంటరిమహిళ ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గుడిసెతోపాటు సర్వస్వం కాలిబూడిదై వీదినపడ్డ నేపథ్యం లో జలదంకి రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఆమెకు చేయూతనిచ్చారు.నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.చం ద్రశేఖరరెడ్డి సూచనలతో శుక్రవారం భాదితురాలి నివాసానికివెళ్శి పరామర్శించారు.యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు.కష్టకాలంలో మనోధైర్యంతో వుండాలని బుజంతట్టారు.బదితురాలు మానసకు తక్షణావసరాలైన వంట పాత్రలు,దోమతెరలు,దుప్పట్లు,సోపులతోపాటు నిత్యావసర వస్తువులను అందజేశారు.15వందల నగదును కూడా ఇచ్చారు.ఈకార్యక్రమంలో మండల రెడ్‌క్రాస్ అధ్యక్షుడు వడ్డే శ్రీనాద్‌రెడ్డి,ఉపాధ్యక్షుడు గోసుప్రసాద్,కోశాదికారి పువ్వాడ సురేష్‌కుమార్,కార్యదర్శి విభిత్‌కుమార్,ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఏగూరి రఘు,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన అసిస్టెంట్ కలెక్టర్



**జలదంకి,ఏప్రేల్28,ప్రభాతవార్త:**జలదంకి తహసిల్‌దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి శుక్రవారం ప్రారంభించారు.ప్రస్తుత వేసవిలో ఎండతీవ్రత,అర్జీదారుల దాహర్తిని గుర్తించిన ట్రైనీకలెక్టర్ చలివేంద్ర ఏర్పాటు ఆవస్యకతపై తగు ఆదేశాలు ఇచ్చారు.దీంతో తహసిల్‌దార్ పద్మావతి సూచనలతో సిబ్బంది దీని ఏర్పాటుకు చర్యలుతీసుకున్నారు.మద్యాహ్నంవేళ ప్రజలకు చల్లటినీటిని అందించి అసిస్టెంట్ కలెక్టర్ అందరి జేజేలను అందుకున్నారు.ఎండలు తగ్గేవరకు ఇది నిరంతరాయంగ కొనసాగుతుందని కావున అర్జీదారులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్‌దార్ భరత్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీజ,పలువురు వి.ఆర్.ఒలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మనస్సులో మాట మనకీబాత్



**సంగం ఏప్రిల్ 28 ప్రభాతవార్త** భారత ప్రధాన నరేంద్ర మోడీ 2014లో భారత్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం 2014 అక్టోబర్ 3న విజయదశమినాడు మనస్సులో మాట మనికిభాత్‌పేరుతో ఆల్ ఇండియా రేడియో ద్వారాఈకార్యక్రమాని న్ని చేపట్టారని ఇప్పటికి వంద ఎపిసోడ్‌లు పూర్తి కావడం విశేషమని బిజెపి రాష్ట్ర ఉపా ధ్యాక్షురాలు కాకు విజయలక్ష్మీ ప్రశంసించారు. అట్టడుగు స్ధాయి నుండి స్వశక్తితో స్వయం కృషితో ఎదిగి ఈ దేశం కోసం జాతీయ భావనాతో పని చేసే వ్యక్తులు యొక్క స్పూర్తివంతమైన అనేక గొప్ప విషయాలు దేశ ప్రజలతో పంచుకునే ఈ మనకీ బారత్‌ని విజయవంతంగా కొనసా గిస్తు న్నారని ఆమె ప్రశంసించారు. ఏప్రతిల్ 30 తో వందవ ఎపిసోడ్‌ను పూర్తి చేసుకొన న్ని సందర్భంగా ప్రజ లందరు ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్సులోని మాటలను రేడియో,దూరదర్శన్‌లో వీక్షించాలని ఆమె కో రారు. నరేంద్రమోడీ ఆశయాలను ఈదేశం కోసం ప్రధాని చేస్తున్న అభివృద్ధిలో మనమందరం బాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఎన్‌టిఆర్ నెక్లెస్ రోడ్డు గణేష్ ఘూట్ అభివృద్ధి పనులు ప్రారంభించండి



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్28,ప్రభాతవార్త** నెల్లూరు ఎన్‌టిఆర్ నక్లెస్ రోడ్డు గణేష్ ఘూట్‌రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నుడా విసి బాపిరెడ్డిని కోరారు.ఎన్‌టిఆర్ నెక్లెస్ రోడ్డు గణేష్‌ఘూట్ పనులు పూర్తి చేయాలని నెల్లూరు నగరానికే కాదు జిల్లాకే పర్యాటక,ఆధ్యాత్మిక క్షేత్రంగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఉపరాష్ట్రపతివెంకయ్యనాయుడు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,మాజీమంత్రి నారాయణ,మాజీమేయర్ అబ్దుల్‌అజీజ్,మాజీ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు ఎన్‌టిఆర్ నెక్లెస్ఎడ్డు గణేష్‌ఘూట్ అభివృద్ధికి తోడ్పాటును అందించారన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఘూట్ అభివృద్ధి పనులు రద్దుచేశారన్నారు.దీంతో నగరం ఒక మంచి పర్యాటక కేంద్రాన్ని అధ్యాత్మిక క్షేత్రాన్ని కోల్పోతుందని తెలిపారు.పలు మార్లు ముఖ్యమంత్రిని అభ్యర్ధించి 17.50కోట్ల రూపాయలతో టెండర్లు పిలిపించామన్నారు.6నెలలు పూర్తయిన పనులు ప్రారంభం కాలేదన్నారు.మే 15తేదీ లోపు ఘూట్ అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోతే అందరిని కలుపుకొని నుడాఅఫీసును పెద్దఎత్తున ముట్టడిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## మున్సిపల్ శాఖ మంత్రిని కలిసిని మొయిళ్ల గౌరీ



**నెల్లూరు సిటీ,ఏప్రిల్28,ప్రభాతవార్త** రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి అదిమూలపు సురేష్‌ను నెల్లూరు రూరల్ కార్పొరేటర్ జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీ,విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,రూరల్ కార్పొరేటర్లతో కలిసి సన్మానించారు.ఇటీవలనెల్లూరు సర్వసభ్య సమావేశంలో జరిగిన పరిణామాల గురించి వివరించారు.ఆదేవిధంగా రూరల్ పరిధిలోని 26డివిజన్లో అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరిన వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ కార్పొరేటర్లు దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి(ఒరిస్సా),బొబ్బలి శ్రీనివాస్‌యాదవ్,మూలె విజయభాస్కర్‌రెడ్డి,మొయిళ్ల సురేష్‌రెడ్డి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**సైదాపురం ఏప్రిల్ 28 ప్రభాతవార్త** ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విదులు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా డివిజనల్ ప్రోగ్రాం అధికారి పిఎల్ దయాకర్ హెచ్చరించారు.మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పలు రికార్డులను హాజరు పట్టికలను తనీకి చేశారు. గ్రామీణ ప్రాంతంలోని వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.ఆయన వెంట వైద్యులు సిబ్బంది ఉన్నారు.

## అరుణాచలం గిరిప్రదక్షణకు మే 4న ప్రత్యేక బస్సులు



**కావలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షణకు వెళ్లే భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం కావలి ఆర్టీసి నుంచి ప్రత్యేక బస్సు సర్వీస్‌ని నడుపుతున్నట్లు కావలి ఆర్టీసి డియం రాపూరు శ్రీనివాసులు తెలిపారు. మే 4వ తేది పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరిప్రదక్షణకు బస్సును ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 8 గంటలకు కావలిలో బయలుదేరి బస్సు రాత్రికి అరుణాచలం చేరుకుంటుందన్నారు. గిరిప్రదక్షణ అనంతరం తిరిగి బయలుదేరి 6వ తేది సాయంత్రానికి కావలికి వస్తుందన్నారు. ఈ సర్వీస్‌కు సీటు రిజర్వేషన్ చేయడం ప్రారంభించామన్నారు. అందుచేత భక్తులు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు.

## ఇంటర్‌లో మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**మర్రిపాడు,ఏప్రిల్28ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఒరుగంటి నందిని 1000కి 975మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలించింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో పొదిలి ప్రవల్లిక 470కి 440మార్కులు సాధించింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ హనుమంతురాజు మాటాల్డఉతూ తమ కళాశాల విద్యార్థిని జిల్లాలో ప్రథమస్థానం సాధించడం ఎంతో గర్వకారణమని, గడిచిన విద్యాసంవత్సరాల్లో కూడా ఇలాగే అత్యున్నత ఫలితాలు సాధించామని మెట్టప్రాంత విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా తమ కళాశాల అధ్యాపకులు పనిచేస్తున్నారన్నారు. ఈప్రాంతంలో మట్టిలో మాణిక్యాల లాంటి విద్యార్థులు ఎందరో ఉన్నారని వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు తమ అధ్యాపకులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని వారి సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

## ఎండలో మండిపోయిన మహిళా లబ్దిదారులు



**కావలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** ఇంటి తాళాలు ఇస్తారన్న ఎంతో ఆశతో ఎండలో తరలివచ్చిన మహిళా లబ్దిదారుల ఆశలు నిరాశలయ్యాయి. 2 వేల 112 మంది లబ్దిదారులకు గృహాల తాళాలు ఇక్కడే సచివాలయ సిబ్బంది ఇస్తారని,మీ సొంతింటి కల నెరవేరిందని మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం జరిగిన టిడ్కో ఇళ్ల సముదాయాల ప్రారంభోత్సవంలో ప్రకటించారు. లబ్దిదారులందరికి సమాచారం ఇవ్వడంతో కావలి మున్సిపాల్టీ పరిధిలోని టిడ్కో ఇళ్ళ సముదాయానికి లబ్దిదారులైన మహిళలు ఎండలో పరుగులు తీశారు. ఉదయం నుంచి మహిళలు ఉక్కపోతను సైతం లెక్కచేయకుండా పసిబిడ్డలతో కూడా తరలివచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు నేతల ప్రసంగాలు సాగాయి. చివరి నిమిషంలో తమ ఇళ్ల తాళాలు ఇస్తారన్న ఆతృతతో లబ్దిదారులు వారివారి నివాసాల వద్ద నిరీక్షించారు. 2 వేల 112 మంది లబ్దిదారులకు ఇంటి తాళాలు ఇవ్వాల్సి వుండగా కేవలం 20 మంది మహిళలకే తాళాలు ఇవ్వడంతో మహిళలు ఉగ్రులయ్యారు. శాపనార్ధాలు పెట్టారు. ఒక వైపు ఎండ వేడి, మరో వైపు ఉక్కపోతతో నిరీక్షించిన మహిళలు ఇంటి తాళాలు అందకపోవడంతో వారి బాధ వర్ణణాతీతంగా మారింది. మంత్రి ఇక్కడే తాళాలు ఇప్పుడే ఇస్తారని చెప్పినా కేవలం 20 మందికే మొక్కుబడిగా తాళాలు ఇవ్వడం ఏమిటని మహిళలు ప్రశ్నించారు. నాలుగేళ్ల క్రితం ఆనాటి మంత్రి నారాయణ ప్రారంభించి ఇళ్ల డ్రా తీసి లబ్దిదారులకు కేటాయించడం జరిగింది. ఎన్నికలు రావడంతో ఆ ఇళ్లను లబ్దిదారులకు ఇవ్వలేదు. నాలుగేళ్లుగా నిరీక్షించిన లబ్దిదారులకు ఈ రోజు కూడా ఇంటి తాళాలు అప్పజెప్పకపోవడంతో మహిళల శాపనార్ధాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఇక ఇంటి తాళాలు మళ్లీ ఎన్నికల తర్వాతే ఇస్తారేమో అంటూ మహిళలు ఉసూరుమంటూ వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది.

**708 మంది లబ్దిదారులకు గృహాలు అప్పగిస్తున్నాం : కమిషనర్** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు టిడ్కో గృహాల సముదాయంలో 300 చదరపు అడుగుల ఇళ్ళ లబ్దిదారులైన 708 మందికి గృహాలు అప్పజెప్పే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కావలి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.

## ముగ్గురు వ్యక్తులు అరెస్ట్...రిమాండ్

**కావలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** యామల నాగేశ్వరమ్మ ఫిర్యాదును పురస్కరించుకొని ముగ్గురు వ్యక్తుల్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు శుక్రవారం కావలి పోలీసులు తెలిపారు. బోగోలు మండలం ఎబికండ్రికకు చెందిన 60 సంవత్సరాల వయసు కల్గిన యామల నాగేశ్వరమ్మ ఫిర్యాదును పురస్కరించుకొని ఈ నెల 24వ తేది పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసుకు సంబంధించి వెలువు సోముశేఖర్, వెలువు శ్రీనివాసులు, వెలువు కుమార్‌రాజాలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## మా నమ్మకం నువ్వే జగన్ విజయోత్సవ సమావేశం



**ముత్తుకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త** మానమ్మకం నువ్వే జగన్ విజయోత్సవ సమావేశం శుక్రవారం తాళ్లపూడిలో వైసీపీ నాయకులు నిర్వహించారు.స్ధానిక మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి మెమోరియల్ కళ్యాణ మండపంలో మామిడిపూడి గ్రామసర్పంచ్ కాకి మస్తానమ్మతాళ్లపూడి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అల్లంపాటి గోపాల్, సచివాలయ కన్వీనర్లు దువ్వూరు హరికృష్ణ,షేక్.గౌస్‌భాషా,రెండు గ్రామాల పంచాయతీలకు చెందిన గృహసారథులు,వాలంటీర్లతో విజయెత్సవ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ గ్రామలలో క్షేత్రస్ధాయిలో సమస్యలు ఉంటే ఓ రిజిష్టర్‌లో నమోదు చేసి ఇవ్వాలని గౌరవ రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరినీ అడగడం జరిగిందని చెప్పారు.మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో తాళ్లపూడి సచివాలయపరిధిలో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు.మండలంలో మొదటిసారిగా తాళ్లపూడి,మామిడిపూడి గ్రామాల్లో కార్యక్రమం విజయవంతంగా పూర్తిఅయ్యిందన్నారు.ఈ సందర్భంగా మరోసారి గ్రామంలోని సమస్యలపై సమీక్ష నిర్వహించడం జరిగిందిన చెప్పారు.ఈ కార్యక్రమంలో వైసీపీనేతలు కోట సుధీర్,అల్లంపాటి నాగరాజు,రాజారెడ్డి,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.